RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 103 | మంగళవారం 18 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



అశోక్ ధామ్ తొక్కిసలాట

## ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాదం గురించి తెలుసుకుని మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు.'బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది.

2



తప్పు ఎన్‌టీఏది.. శిక్ష

## విద్యార్థులకా?: రాహుల్ గాంధీ

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూ) తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ–నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు.

2



దేశవ్యాప్తంగా ఎంపీలు,

## ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసుల పెండింగ్

దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు వెల్లడించారు. పదేళ్లకు పైగా 519 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 5 నుంచి10 ఏళ్ల మధ్య 754 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసుల సత్వర విచారణపై అమికస్ క్యూరీ తాజాగా సుప్రీంకోర్టుకు 22వ నివేదికను సమర్పించారు. అమికస్ క్యూరీ సమర్పించిన నివేదికలోని వివరాల మేరకు..సిట్టింగ్ ఎంపీలపై 335 కేసులు పెండింగ్‌లో ఉండగా.. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై 1,222 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.




2లో

22-ఎ పేరుతో సామాన్యులను

# ఇబ్బంది పెడితే సహించబోం

ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సామాన్యులను 22-ఎ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22-ఎ భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.




విద్యార్థులు, పరిశ్రమలను కలిపే

## జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి



2

దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు( సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు.



2

రాహుల్ గాంధీకి

## ఊరట.. ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

అస్సాం ప్రభుత్వం సంచలన

## నిర్ణయం.. రెండో పెళ్లి చేసుకుంటే 20% జీతం కట్..



2

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ ఉద్యోగులకు వార్నింగ్ ఇచ్చారు. మొదటి భార్యకు చట్టపరంగా విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. రెండో పెళ్లి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి జీతం నుంచి 20 శాతం డబ్బులు కట్ చేసి మొదటి భార్య బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తామన్నారు. ఉద్యోగి మొదటి భార్య ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఆగస్టు 15వ తేదీన గువహటి ఖానాపారా మైదానంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం 3 నెలల్లోపు కళ్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చింది: వాకిటి శ్రీహరి

హైదరాబాద్:

గత ప్రభుత్వం కల్యాణలక్ష్మి చెక్కులను వివాహమైన రెండేళ్లకు ఇచ్చేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన పథకాన్ని సదుద్దేశంతో కొనసాగించామని అన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 3 నెలల్లోపు కళ్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చిందని, రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచి కొనసాగించామని శ్రీహరి తెలియజేశారు. కోర్టు స్టే వల్ల చిన్నకల్యాణలక్ష్మిపథకానికి అవాంతరం వస్తే ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని విమర్శించారు. కోర్టు వివరణ అడిగినంత మాత్రాన.. పథకాలు నిలిచిపోవని వాకిటి శ్రీహరి సూచించారు.







Bharatiya Janata Party
Central Office
6A, Deen Dayal Upadhyay Marg, New Delhi-110002
Phone: 011-23500000 Fax: 011-23500190

Dated: 17.08.2026

Press Release

Bharatiya Janata Party Hon'ble National President Shri Nitin Nabin is pleased to appoint the following members as National Office Bearers of BJP and other responsibilities.

These appointments will come into effect forthwith.

| National Vice Presidents | | |
|---|---|---|
| 1 | Smt. Vasundhara Raje Scindia | Rajasthan |
| 2 | Shri Tirath Singh Rawat | Uttarakhand |
| 3 | Shri Ram Madhav | Delhi |
| 4 | Shri Baijyant Jay Panda | Odisha |
| 5 | Smt. D Purandeshwari | Andhra Pradesh |
| 6 | Smt. Rekha Verma | Uttar Pradesh |
| 7 | Smt. Varshaben Narendrabhai D[illegible] | Gujarat |
| 8 | Smt. (Dr.) Bharti Pravin P[illegible] | [illegible]aharashtra |
| 9 | Sardar Manpreet Singh [illegible] | Punjab |
| 10 | Shri Lal Singh Arya | Madhya Pradesh |
| 11 | Prof. M. Nagaraja | Karnataka |
| 12 | Prof. Tariq Mansoor | Uttar Pradesh |

2

## జాతీయ స్థాయిలో బీజేపీ కొత్త టీం.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా 13 మంది.. స్మృతి ఇరానీకి కీలక పదవి

# 22-ఎ పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడితే సహించబోం

## ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

## వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

## ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

సామాన్యులను 22-ఎ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22-ఎ భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

సబ్‌రిజిస్ట్రార్‌ల వారీగా ఆయా దరఖాస్తుల గురించి అధికారులతో మంత్రి మాట్లాడారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..?, ఎప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి? అని అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. 22-ఎలో భూమి ఉందనే కారణంతో ఆ దరఖాస్తును తిరస్కరించొద్దని హుకుం జారీ చేశారు.

భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో ఆయా రికార్డులు, వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# అశోక్ ధామ్ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

బిహార్: అన్వేషనేత్రం ప్రతినిధి

లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాదం గురించి తెలుసుకుని మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు.'బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.ఈ ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు నేడు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్‌కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు.సుమారు రెండు నిమిషాల వ్యవధిలో ఏడుగురు మృతి చెందగా.. దాదాపు 12 మందికి పైగా గాయపడినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

# తప్పు ఎన్‌టీఏది.. శిక్ష విద్యార్థులకా?: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూూ) తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షల్లో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎక్స్‌ట్రాక్షన్ మెషీన్..

పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు.

# దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసుల పెండింగ్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు వెల్లడించారు. పదేళ్లకు పైగా 519 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 5 నుంచి10 ఏళ్ల మధ్య 754 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసుల సత్వర విచారణపై అమికస్ క్యూరీ తాజాగా సుప్రీంకోర్టుకు 22వ నివేదికను సమర్పించారు. అమికస్ క్యూరీ సమర్పించిన నివేదికలోని వివరాల మేరకు..సిట్టింగ్ ఎంపీలపై 335 కేసులు పెండింగ్‌లో ఉండగా.. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై 1,222 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ ఎంపీలపై 269 కేసులు.. మాజీ ఎమ్మెల్యేలపై 1,339 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 700 కేసుల దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు. 360 కేసులు మూడేళ్లకు పైగా దర్యాప్తులో ఉన్నాయి. ఇక, లోక్‌సభలోని 543 మంది సభ్యుల్లో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ నివేదిక వెల్లడించింది. లోక్‌సభలోని 170 మంది సభ్యులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని ఆ నివేదిక తెలిపింది.

# రాహుల్ గాంధీకి ఊరట.. ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది.రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది.రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

# డ్రగ్స్ మరియు మద్యపానం నిషేధం మరియు అవగాహన గురించి శ్రా గౌరవ శ్రీ నరసింహ గారికి దీూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎర్ర రాంబాబు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినారు



పట్టణాల నుండి గ్రామాల వరకు డ్రగ్స్ మరియు గంజాయి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభిస్తున్నాయని మీడియా కథనాల ద్వారా చూస్తున్నాము. చిన్న పెద్ద తేడా లేకుండా మొత్తం సమాజాన్ని కలుషితం చేస్తున్నారు. మాదక ద్రవ్యాల పెంపకాలను మరియు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాము. ఎన్నో కలలతో ఆశలతో ఆశయాలతో తెచ్చుకున్న తెలంగాణలో మాదిగ ద్రవ్యాల అలవాటుకు గురి కాకుండా పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలో గ్రామాలలో మరియు ప్రజలకు యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలియజేస్తున్నాము. యువతలో సామాజిక పరివర్తనను తీసుకురావడం కోసం మహనీయుల ఆలోచన విధానంతో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నాము దానిలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే మాదక ద్రవ్యాల అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా గౌరవ శ్రీ ఎస్పీ నర్సింహ గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది.యువత మేధావులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు మరియు బీఎస్పీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన సత్వర పరిష్కారం చూపాలి

ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు

మండల స్థాయి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు 95...

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ( అన్వేషనేత్రం):

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, డి పి ఓ 8,డిడబ్ల్యుఓ 3, , డి ఏం అండ్ హెచ్ ఓ 3, మిగిలిన 38 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, డిఇఓ అశోక్, డిపిఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి.. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

పోలీసు అధికారులకు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశం

నల్గొండ, ఆగస్టు 17 (అన్వేషణేత్రం ప్రతినిధి): జిల్లాలో నేర నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయడంతోపాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. నేరాల నివారణ, కేసుల దర్యాప్తు పురోగతి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సోమవారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, వివిధ కేసుల దర్యాప్తు పురోగతిని ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్ష పడేలా పక్కా ఆధారాలను సేకరించాలని సూచించారు. పెండింగ్ కేసులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించడంతోపాటు దర్యాప్తులో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసుల దర్యాప్తును శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు 'ఈ-సాక్ష్య' అనువర్తనాన్ని ప్రతి దర్యాప్తు అధికారి తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. సేకరించిన ఆధారాలను పద్ధతిగా భద్రపరచి, భవిష్యత్తులో ఎలాంటి సందేహాలకు తావులేకుండా దర్యాప్తును పటిష్ఠం చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల వివరాల నమోదు, దర్యాప్తు పురోగతితోపాటు నేర, నేరస్తుల సమాచార వ్యవస్థ (సీసీటీఎన్ఎస్), ఈ-సాక్ష్య వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా ముందస్తు నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ పేర్కొన్నారు. పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక ఆధారాలుగా నిలుస్తున్నందున పట్టణాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య రహదారులు, నేరాలకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో వాటి ఏర్పాటును విస్తరించాలని సూచించారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, స్థానిక సంస్థల సహకారంతో మరిన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఉన్న కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షిస్తూ సాంకేతిక లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఎస్పీ సూచించారు. మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతోపాటు ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాలని ఆదేశించారు. బాధితుల ఖాతాల నుంచి నగదు ఇతర ఖాతాలకు బదిలీ కాకుండా సత్వర చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా నష్టాన్ని నివారించాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. సరఫరా గొలుసును గుర్తించి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల్లో అక్రమ రవాణా, ఇసుక అక్రమ తవ్వకాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల అక్రమ




తరలింపులకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ ఆదేశించారు. సరిహద్దుల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను నిరంతరం తనిఖీ చేస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను సానుకూలంగా విని, చట్టపరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఎస్పీ అన్నారు. బాధితుల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు నేర నియంత్రణ, ఛేదన, కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల్లో శిక్షల శాతాన్ని పెంచడంపై అధికారులు నిరంతరం దృష్టి సారించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ శాస్త్రీయ దర్యాప్తు విధానాలను అవలంబించి



ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేలా సమన్వయంతో పనిచేయాలని శరత్ చంద్ర పవార్ సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రావు, రవికుమార్, లక్ష్మీనారాయణతోపాటు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అంతరాల కోసమా వందేమాతరం?



భారత గణతంత్ర నిర్మాణానికి పునాదులు వేసిన రాజ్యాంగ రూపకర్తలు భిన్నత్వంలో ఏకత్వాన్ని, ఏకత్వంలో వైవిధ్యాన్ని గుర్తించి సమాన ఆదరణ కల్పించినప్పుడే దేశం విజయవంతం కాగలదని విశ్వసించారు. రాష్ట్రాల సమాఖ్యయే యావద్భారత దేశమని నిర్వచించారు. అందుకనే ఒకే అభిప్రాయాన్ని అందరిపై రుద్దకుండా అందరూ గౌరవించే చట్రంలో భిన్నమైన అభిప్రాయాలకు స్థానం కల్పించి గౌరవించవలసి ఉంది. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'సమాఖ్య స్ఫూర్తి'ని పక్కనపెట్టి తన నిర్ణయాలను బలవంతంగా రుద్దుతోందన్న విమర్శలు వస్తున్నాయి. దీనికి ఒక ఉదాహరణ బంకించంద్ర ఛటర్జీ రచించిన ప్రఖ్యాత జాతీయ గేయం 'వందేమాతరం'. ఈ గేయం ఆనాడు స్వాతంత్ర్య పోరాటంలో ఎందరికో చైతన్యం కలిగించింది. దీన్ని తప్పనిసరిగా అన్ని అధికారిక, జాతీయ వేడుకల్లో ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం హర్షణీయమే ఆ గేయం లోని మొత్తం ఆరు చరణాలను పూర్తిగా ఆలపించాలని ఆదేశించడమే వివాదాస్పదమవుతోంది. ఈ గేయం లోని మొదటి రెండు చరణాల్లో సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం అనే పదాలు ప్రతి పౌరునికి స్ఫూర్తిదాయకమైనందున ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. గేయం లోని తరువాతి చరణాలు దుర్గా, లక్ష్మి, సరస్వతి, తదితర హిందూ దైవాల స్తుతితో కూడుకుని ఉన్నందున ముస్లిం మిత్రులు 1937 అక్టోబర్ లోనే అభ్యంతరాలు లేవదీశారు. ఆనాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మహాత్మాగాంధీ సమక్షంలో విస్తృతంగా చర్చించింది. ఆనాడు కులమతాలకు అతీతంగా సమష్టిగా సాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో చీలికలు తెచ్చే ప్రమాదం ఉందని భయపడ్డారు. అందుకనే ఆ చరణాలను ఉపసంహరించి మిగతా చరణాలతో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ఆచరణలోకి తెచ్చారు. మతప్రాతిపదికన దేశవిభజన జరిగినప్పటికీ, తర్వాత దేశం లౌకిక, ప్రజాస్వామ్యం గణతంత్రం దిశగానే ముందుకు సాగింది. దేశంలో విభజనకు దారితీసే అనేక అంతర్గత కారణాలు ఉన్నప్పటికీ, భారత నాయకత్వం ఆ విభేదాల అగాధాలను పెంచడానికి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించింది. వివిధ వర్గాల మధ్య స్నేహ వారధులు నిర్మించడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భరతమాత దాస్య శృంఖలాలను పగులగొట్టి, తెల్లదొరలను తరిమిగొట్టడంలో మడం తిప్పని శౌర్య సాహస త్యాగాలను ప్రదర్శించిన ఎందరో మహానుభావులు ఈ దేశం ప్రతి భారతీయుని జన్మహక్కుగా ఉండాలని ఆకాంక్షించారు. ఆ మేరకు యావద్దేశ ప్రజల్లో కులమతాలకు, వర్గాలకు అతీతంగా ఐక్యతను పెంపొందించి ఒకే బాటలో ముందుకు నడిపించగలిగారు. అదే సమయంలో ప్రజల వైవిధ్యాన్ని గౌరవించే నినాదాలు, చిహ్నాలను ఎంచుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జెబి కృపలానీ తదితర జాతీయ నేతల్లో ఎన్నో భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజల్లో చీలిక తెచ్చే విధానాలను వారు అంగీకరించలేదు. ప్రజల భావోద్వేగాలను గౌరవించడం ఒక విషయం, వాటిని సంతృప్తి పర్చడానికి లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం మరో విషయం. ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ నిర్ణయాన్ని మైనారిటీపై బలవంతంగా రుద్దడం కాదు. అలా చేయాలనుకుంటే దేశం ప్రజాస్వామ్య పట్టాలను తప్పినట్టే. ప్రజాస్వామ్యం అంటే ఒక విస్తృతమైన రాజ్యాంగ చట్రంలో భిన్నాభిప్రాయాలను గౌరవించడం, మెజారిటీకి ఉన్న హక్కులే భిన్నమైన అభిప్రాయాలున్న వారికి కూడా సమానంగా ఉండేలా చూడటం. ఈ సమతుల్యతను భంగం చేసే ప్రయత్నాలు భారత గణతంత్ర పునాదులను కుదిపివేసే పెద చర్యలే అవుతాయి. ~ాశ్రీంశీ =ఘుఽ - భాగవత్ నిజాయితీ ఎంత? జాతీయ పతాకం, జాతీయ గీతం ఈ రెండూ రాజ్యాంగ పరిరక్షణ పొందుతున్న జాతీయ చిహ్నాలే. అయితే జాతీయ గీతానికి ఉన్నట్టుగా జాతీయ గేయానికి రాజ్యాంగ పరమైన రక్షణలేదు. రాజ్యాంగ సభ ఆమోదించిన రూపంలో ఉన్న జాతీయ గేయాన్ని అవమానించడం చట్టవిరుద్ధమైన చర్య కిందకే వస్తుంది. కానీ గేయం లోని చివరి చరణం వరకు ఆ రక్షణను విస్తరింప చేసి, ఇతర జాతీయ చిహ్నాలతో సమానంగా చూపించడానికి ప్రయత్నించడం ప్రతిఘటనకు దారి తీయవచ్చు. మొత్తం ఆరు చరణాలను తప్పనిసరిగా ప్రతి పౌరుడు ఆలపించాలని ప్రభుత్వం ఆదేశించడం, అందులోని స్పష్టమైన మతపరమైన చరణాలను నిష్క్రియాత్మకంగా పాడమని చెప్పడం చర్చనీయాంశం అవుతోంది. ఈ పరిస్థితుల్లో ఒక ముస్లిం బ్యూరోక్రాట్‌ను లేదా క్రైస్తవ విద్యార్థిని లేదా బౌద్ధ మతస్థుడిని దుర్గాదేవిని లేదా సరస్వతిని స్తుతించే చరణాలు తప్పనిసరిగా పాడాలని ఆదేశించితే అది ఆచరణలో సాధ్యమవుతుందా? వారి మనస్సాక్షిని తీవ్రంగా గాయపర్చినట్టు కాదా? ఇవన్నీ ముందుగానే ఊహించి మన రాజ్యాంగ నిర్మాతలు ఈ అవాంఛనీయ పరిస్థితులనుంచి రక్షణ కల్పించే ఆర్టికల్ 25ను రాజ్యాంగంలో పొందుపరిచారు. వైవిధ్యం కలిగిన నాగరికతలను ఏకం చేసి ముందుకు నడిపించే రాజ్యాంగ వ్యవస్థను రూపొందించారు. అసలైన దేశభక్తి అంటే ప్రతిపౌరుడు తప్పనిసరిగా ఒకే విధంగా ప్రార్థన చేయవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. జాతీయ గీతాలాపన చేయలేదని కేరళ లోని పాఠశాల నుంచి బహిష్కరణకు గురైన ముగ్గురు విద్యార్థులకు సంబంధించి సుప్రీం కోర్టు 1986లో బిజో ఇమ్మాన్యుయేల్ కేసులో ఇచ్చిన తీర్పు ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. జాతీయ గీతం వారు పాడకపోయినా వారు గౌరవంతో నిలబడడం ముఖ్యమని తీర్పులో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజల్లో చీలికలు తెచ్చే విధానాలు కన్నా ఏకం చేసే మార్గాలు అవసరం కాదా ?

## ఫుడ్ డెలివరీ సంస్థలపై హెూటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హెూటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హెూటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హెూటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హెూటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హెూటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హెూటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30-35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హెూటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హెూటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హెూటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హెూటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హెూటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హెూటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

### ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హెూటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హెూటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హెూటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

### ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హెూటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హెూటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హెూటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

అమరావతి :

దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

నవంబర్ 10 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ :




ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

## రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

# గాంధీభవన్‌లో ఎస్సీ డిపార్ట్మెంట్ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ గారు ఘాటు విమర్శలు చేసారు

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోంది: హెచ్.ఆర్. మోహన్



**హైదరాబాద్, ఆగస్టు 17:**

దేశంలో రాజ్యాంగబద్ధ సంస్థలు రాజ్యాంగం సూచించిన సూత్రాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉండగా, ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ దళిత విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్‌గారు విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి బదులుగా మనువాద ధోరణితో పాలన సాగిస్తోందని ఆయన ఆరోపించారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, బహుజనులు, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు.సుప్రీంకోర్టులో దళితుడైన జస్టిస్ గవాయిపై దాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరు ప్రశ్నార్థకంగా ఉందని హెచ్.ఆర్. మోహన్ అన్నారు. 55 సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ వివిధ హోదాల్లో దేశానికి సేవలందించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఉత్తరాఖండ్‌లో అవమానించిన తీరు బాధాకరమని పేర్కొన్నారు.ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రశ్నించే వారిని 'అర్బన్ నక్సలైట్' అంటూ ముద్ర వేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.రోహిత్ వేముల మరణానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని, దళిత నాయకుడు బంగారు లక్ష్మణ్ వ్యవహారంలో కూడా బీజేపీ వైఖరి విమర్శలకు గురైందని హెచ్.ఆర్. మోహన్ ఆరోపించారు. 2014 నుంచి ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం మనువాద ధోరణితో దేశాన్ని పాలిస్తోందని విమర్శిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన సమాధానం చెబుతారని, ప్రజాస్వామ్య శక్తులు విజయం సాధిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ నరీన్, వైస్ చైర్మన్ గంగాజమున, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ ప్రేమయ్య, సెక్రటరీ హనుమండ్ల మధుబాబు తదితరులు పాల్గొన్నారు.




చేయూత పథకం

.చేయూత పథకంద్వారా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు 2026లో అర్హులకు నూతన పింఛన్లు మంజూరు..

అర్హులైన వారు.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు , బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు,చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు..

దరఖాస్తు చివరి తేదీ.31.ఆగష్టు 2026

మీ.

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

## నాగారం డివిజన్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం





నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని వజ్రేష్ యాదవ్ గారు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ గారితో పాటు డివిజన్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







తెలంగాణ ఉద్యమకారుడు దివంగత శంకర్ గౌడ్ గారి ఆరాధ్య దైవం ఖాజాగూడ లోని శ్రీ కాటమైె దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారితో కలిసి ఆలయ ధర్మకర్త గణేశ్ గౌడ్ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.




### "ఇది మీ ప్రభుత్వం.. మీకోసం పని చేసే ప్రజా ప్రభుత్వం"

ఈ వ్యాఖ్యలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ములుగు నియోజకవర్గ పర్యటనలో రాష్ట్ర మంత్రి సీతక్క ధనసరి అనసూయ మరియు ములుగు ప్రాంతాన్ని ఉద్దేశించి చేసినవి.ఆడబిడ్డలా ఆదరణ: రక్తం పంచుకుని పుట్టకపోయినా, మంత్రి సీతక్కను తాను సొంత ఆడబిడ్డలా చూసుకుంటానని సీఎం ప్రకటించారు.నిధుల వరద: ములుగు ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కాబట్టి, దాని సమగ్ర అభివృద్ధి కోసం ఎంత నిధులైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు.ప్రణాళికల రూపకల్పన: అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు ప్లాన్స్ సిద్ధం చేసుకోవాలని, నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం: ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమని ఆయన పునరుద్ఘాటించారు.




మాసనగారి నాగరాజు మాదిగ.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యాసి ాజ విభాగం కార్యదర్శి.

ఉమ్మడి మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం.

జై కాంగ్రెస్ జై భీమ్ జై భారత్

# నాగుల పంచమి... మన సంస్కృతికి ప్రతీక!




మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని గౌరవిస్తూ నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజిద్దాం. నాగదేవత ఆశీస్సులతో తెలంగాణ పల్లెలు పచ్చగా కళకళలాడాలి.. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలి..

ప్రతి ఇంటా శుభాలు వెల్లివిరియాలి!

ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు




## నాగుల పంచమి... మన సంస్కృతికి ప్రతీక!

మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని గౌరవిస్తూ నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజిద్దాం. నాగదేవత ఆశీస్సులతో తెలంగాణ పల్లెలు పచ్చగా కళకళలాడాలి.. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలి..

ప్రతి ఇంటా శుభాలు వెల్లివిరియాలి!

ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు

మీ

చింతల నిర్మలా రెడ్డి హీూ దీజుణ

టీపీసీసీ మహిళా విభాగం ఊపాద్యక్షరాలు






## తొర్రూరులో కింగ్స్ స్వీట్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..



తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎండి మసూద్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్స్ స్వీట్ హౌస్ను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు కింగ్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన స్వీట్లు, ఆహార పదార్థాలను అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. యువత, వ్యాపారవేత్తలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతూ నూతన వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కింగ్స్ స్వీట్ హౌస్ వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్స్ టెక్ సిస్టమ్స్ 8వ వార్షికోత్సవ వేడుకలు..యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న సంస్థ మరింత అభివృద్ధి చెందాలి: గాదె శివ

రోబోటిక్స్ టెక్ సిస్టమ్స్ సంస్థ 8వ వార్షికోత్సవ వేడుకలు మియాపూర్ బీహెచ్ఈఎల్లో సంస్థ సీఈఓ బలుసు సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన ఆహ్వానం మేరకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు, సిబ్బంది, నిరుద్యోగ యువత, మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ.. కూకట్పల్లి నియోజకవర్గంలో రోబోటిక్స్ టెక్ సిస్టమ్స్ వంటి సంస్థ ఉండటం, ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. సంస్థ సీఈఓ బలుసు సతీష్ తన వృత్తిని గౌరవిస్తూ, మరోవైపు యువతకు ట్రైనింగ్, కోచింగ్ అందిస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్థ ద్వారా ఇప్పటికే వందలాది మంది ఉద్యోగాలు పొందడం సంతోషకరమైన విషయమని, భవిష్యత్తులో మరింత ఎదగాలని ఆకాంక్షించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా, తమలో ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అవకాశాలను సృష్టించుకునే దిశగా ముందుకు రావాలని గాదె శివ పిలుపునిచ్చారు.

ఇలాంటి సంస్థలను స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చే యువ పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు యువత నైపుణ్యాన్ని బయటకు తీయడం కోసమే స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కేపీహెచ్బీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ ఐఎన్టీయూసీ రవి నాయక్, టిడిపి నాయకులు సుబ్బా చౌదరి, విజయ బండారుపల్లి, యూత్ కాంగ్రెస్ నాయకులు వరుణ్ యలమంచిలి, కొల్లి సాయి, సంతోష్ తదితరులతో పాటు సంస్థ ఉద్యోగులు, టెక్నికల్ ఉద్యోగులు, నాన్-టెక్నికల్ సిబ్బంది, నిరుద్యోగ యువత, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## వనపర్తి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోఖర్గేను అవమానించిన బీజేపీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి...

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వనపర్తి జిల్లా నాయకుల డిమాండ్.**

**ఖర్గే ను అవమానపరిచిన వ్యక్తులను శిక్షించాలి..**

**ఉదాంతానికి కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..**

**ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అవమానించిన ఘటనపై బీజేపీ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు రాజ్కుమార్ డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్



రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు, డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పిలుపుతో సోమవారం వనపర్తి అంబేద్కర్ చౌక్లో సత్యాగ్రహం నిర్వహించారు. ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు రాజ్కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజ్కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బీజేపీ నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. కుల, మత రాజకీయాలకు పాల్పడుతూ దళితులను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీజేపీలోని దళిత నాయకులు, కార్యకర్తలను ఎదగనివ్వకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. మల్లికార్జున ఖర్గేను అవమానించిన ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకత్వం ఖర్గేకు బేషరతుగా క్షమాపణ చెప్పే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని రాజ్కుమార్ స్పష్టం చేశారు. ఈ యొక్క సత్యాగ్రహ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి కె. వెంకటేష్, కొత్తకోట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కౌన్సిలర్ బోహెజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, బి కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, పెద్దమందడి మండలాల అధ్యక్షులు వెంకటస్వామి, సుభాష్, స్వామి, రవి, స్వప్న, పాండు సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

నిరసన కార్యక్రమానికి పిలుపు..జై భీమ్ జై కాంగ్రెస్

అల్లి గ్రామంలోని గ్రౌండ్లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిన కాంగ్రెస్ పార్టీ ూ×జజ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారు సమీపంలోని దేవాలయానికి వెళ్లిన సందర్భంలో, అక్కడ శుద్ధీకరణ పేరుతో జరిగిన అవమానకర ఘటనను తీవ్రంగా ఖండిస్తూ. ఈరోజు సాయంత్రం 4:30గంటలకు కుత్బుల్లాపూర్ మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ఈ నిరసన కార్యక్రమం టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ ఓ మీూా కవ్వంపల్లి సత్యనారాయణ గారి సూచనల మేరకు. మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది . కావున మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ మరియు నియోజవర్గానికి సంబంధించిన ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజవర్గ చైర్మన్ లు, బ్లాక్ ప్రెసిడెంట్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా అధ్యక్షురాలు, చీూఖ× నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విభాగాల చైర్మన్ లు, నాయకులు మరియు పార్టీ శ్రేణులు, అభిమానులు,




తప్పక హాజరై ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాము. మన సమాజానికి జరిగిన అవమానాన్ని ఖండిస్తూ, బాధ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మనమంతా ఐక్యంగా నిరసన తెలియజేద్దాం.

మీ..కావలి చంద్రయ్య చైర్మన్ ఎస్సీ విభాగం మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా ,

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత.....

**దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు....**

**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకం పేద ప్రజలకు ఉపయోగపడుతుంది....**

**2విడతలలో 35వేల కోట్లతో 7లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది......**

**ఎన్నో గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం ఒక్క ఇల్లు అయినా ఇచ్చిందా.....**

**బిఆర్ఎస్ కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ప్రచారాలు చేస్తోంది.....**

పని చేసే వారికి ప్రజల సహకారం, మద్దత్తు ఉండాలి..... ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతీ రోజు గ్రామాలలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని స్టేషన్ పెండ్యాల లో 50లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రాంపూర్ గ్రామంలో కోటి 50లక్షల అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి మరియు 40లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... రాంపూర్ గ్రామంలో 4నెలల వ్యవధిలోనే 6కోట్ల 40లక్షల అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఒక్క రోజే 2కోట్ల 40లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని ఈ పనులను 3నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. రాంపూర్ గ్రామంలో ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని అన్నారు. ఇప్పటికే కీ.శే.. దేశినేని హనుమంత రావు గారి నేతృత్వంలో రాంపూర్ ప్రధాన రహదారి డబుల్ లైన్ సిసి రోడ్డు, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. 10ఏళ్ల క్రితం రాంపూర్ గ్రామం ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉంది అని గ్రామస్తులను అడిగారు. మొదటి విడతలో రాంపూర్ గ్రామానికి 30ఇందిరమ్మ ఇండ్లు ఆశీర్వాదంతోనే 35ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నని పని చేసే ప్రభుత్వానికి, పని చేసే ఎమ్మెల్యేకు ప్రజల సహకారం, మద్దత్తు ఉండాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతీ పథకం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. పేద వర్గాల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.



మంజూరు చేశానని రెండో విడతలో మరో 50ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని గుడిసెలు, పెంకుటిల్లు, రేకుల ఇళ్లలో ఉంటున్న అర్హులకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గాని, గత ఎమ్మెల్యే గాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని గొప్పలు చెప్పి రాంపూర్ గ్రామానికి ఒక్క ఇల్లు ఆయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. రాంపూర్ గ్రామంలో చేపట్టాల్సిన సిసి రోడ్లకు 15రోజులలో మరో కోటి రూపాయలు మంజూరు చేస్తానని చెప్పారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండున్నర ఏళ్లలోనే 30ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చానని 15రోజులలో మరో 50ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. నన్నా 35ఏళ్ల రాజకీయ జీవితం మీ అందరికీ తెలుసని ఏనాడూ ఎవరిదగ్గర ఒక్క రూపాయి అవినీతికి పాల్పడలేదని, నిజాయితీగా పని చేయడం మాత్రమే నాకు తెలుసని కానీ కొంతమంది ఎమ్మెల్యే పదవి అంటే తాగడం, తినడమే అనుకునే వారని విమర్శించారు. గత ఎమ్మెల్యే విధంగా పని చేశాడు, ప్రస్తుత ఎమ్మెల్యే ఏవిధంగా పని చేస్తున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. ప్రజల రాష్ట్రంలో మొదటి సంవత్సరంలో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు, ఇప్పుడు రెండో సంవత్సరం 2లక్షల 50వేల ఇల్లు మొత్తం 35వేల కోట్లతో 7లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన 8లక్షల కోట్ల అప్పుకు మిత్తిలు కడుతూ ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే 6గ్యారెంటీల అమలులో భాగంగా అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 2లక్షల 50వేల కొత్త పెన్షన్లు, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయని వెల్లడించారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, డివిజన్ ప్రెసిడెంట్ బిక్షపతి, మున్సిపల్ అధికారులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో యువతకు సాధికారత...

-యువతకు నైపుణ్యమే భవిష్యత్‌కు బాట...

-మారుమూల ప్రాంతాల యువతకు సైతం ఆధునిక సాంకేతిక విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

-తెలంగాణ యువతకు సైతం ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ఏటీసీ ఏర్పాటు +వీ= దేవరకద్ర శాసన సభ్యులు




దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి(జీఎంర్ ) గారు మాట్లాడుతూ, దేవరకద్ర నియోజకవర్గం సి.సి. కుంటలో 43. 4 కోట్ల రూపాయలతో ఏ.టి.సి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నందుకు మంత్రి వివేక వెంకట్ స్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. ఏటీసీ సెంటర్ ద్వారా ఇక్కడున్న యువతకు పదవ తరగతి తర్వాత నైపుణ్య శిక్షణ అందుకునేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. ఏ టి సి ద్వారా విద్యార్థులకు ఆరు విభాగాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందిస్తారని ఎమ్మెల్యే జీఎంర్ పేర్కొన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ కర్మాగారం, ఇతర పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలను యువత పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే జీఎంర్ తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలలో దేవరకద్ర నియోజకవర్గానికి అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు, చిన్న చింతకుంటలో జూనియర్ కళాశాల, అలాగే దమగ్నాపూర్ గ్రామంలో 200 కోట్ల రూపాయల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, దేవరకద్ర మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, సివిల్ జడ్జి కోర్టు, నియోజకవర్గంలో త్వరలోనే బ్రహ్మోస్ మిసైల్ తయారీ కర్మాగారం, అలాగే భూత్పూర్ మండలంలో మిధాని కర్మాగారం ఏర్పాటుకు సంబంధించిన భూ సేకరణ కార్యక్రమాలను వేగవంతం చేసినట్టు ఎమ్మెల్యే జీఎంర్ గారు తెలిపారు. గత పది ఏళ్ల బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని విధాల నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండున్నర సంవత్సరాలలో ఒక్క చిన్న చింతకుంట మండలంలోనే 450 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టినట్టు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక కార్యక్రమాలను చేపట్టి దేవరకద్ర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శగా నియోజకవర్గంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే జీఎంర్ గారు పేర్కొన్నారు.

ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్

## నల్లగొండలో 'జై శ్రీరామ్ ఈవీ మోటార్స్' ప్రారంభం



**నల్లగొండ, ఆగస్టు 17 (అన్వేషణేత్రం ప్రతినిధి)**

: నల్లగొండ పట్టణంలోని చైతన్యపురి కాలనీలో 'జై శ్రీరామ్ ఈవీ మోటార్స్' నూతనంగా ప్రారంభమైంది. స్త్రీ సూర్య హాస్పిటల్ ఎదురుగా డి.వి.కె. రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్‌ను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ ప్రొప్రైటర్ బైరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉండటంతో ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. నాణ్యమైన ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. షోరూమ్‌లో ఓలో, పోల్, జెడ్ఎల్, డిల్ తదితర ఈవీ మోడళ్లను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచినట్లు బైరెడ్డి రామిరెడ్డి వెల్లడించారు. నల్లగొండ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి కుక్కడం సైదిరెడ్డి, నక్క రాజు యాదవ్, ఎర్రబెల్లి మధుసూదన్ రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డితో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

భువనగిరి, ఆగస్టు 17:

భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్ లో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల కాంగ్రెస్ పార్టీ ్రాూజ సమావేశం మరియు ాx= ్రాష్ట్రుంవ-2 సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు, మంత్రులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ గారు , శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు , శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లతో పాటు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన, అర్హుల ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచడం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేయటం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
















మాసనగారి సుమలత మాదిగ. దీూ
ఉమ్మడి మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు
జై కాంగ్రెస్ జై భీమ్ జై జాంబు దీపకల్పం

# ఉమ్మడి నల్లగొండలో కాంగ్రెస్‌కు కొత్త జోష్

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం.. కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి**

నల్లగొండ, ఆగస్టు 17 (అన్వేషణేత్రం ప్రతినిధి): ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల పార్టీ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గతానికి భిన్నంగా జిల్లా స్థాయిలోనే పార్టీ వ్యవహారాల కమిటీ సమావేశాలు నిర్వహించడం శుభపరిణామమని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు సముచిత న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వేలు, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, కాంగ్రెస్ కార్యాలయాల నిర్మాణం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 20న మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని, అదే సమయంలో కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుతుందని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన ఆదేశాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తూ కొత్త ఓటర్ల నమోదు, పార్టీ విస్తరణ, క్షేత్రస్థాయి కార్యక్రమాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాను తెలంగాణలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసి, ఆయనను ప్రధానమంత్రిని చేసే దిశగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. మీనాక్షి నటరాజన్ పర్యటనతో పాటు పార్టీ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొందని మంత్రి పేర్కొన్నారు.






## ముషంపల్లి రోడ్డులో 'లిటిల్ కార్ట్' ప్రారంభం:మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 17 ( అన్వేషణేత్రం ప్రతినిధి ):**

నల్లగొండ ముషంపల్లి రోడ్డులో 'లిటిల్ కార్ట్' ఆన్‌లైన్ డెలివరీ సేవలు ప్రారంభమయ్యాయి. సోమవారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి 'లిటిల్ కార్ట్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ యువత ఆలోచనలు, ప్రతిభ, సాంకేతిక సామర్థ్యానికి 'లిటిల్ కార్ట్' ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆన్‌లైన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన సరుకులను ఇంటి వద్దకే సులభంగా చేరవేసే విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 'లిటిల్ కార్ట్' ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకున్న సరుకులను వేగంగా వారి ఇంటి వద్దకే సరఫరా చేయనున్నట్లు చెప్పారు. 10 నిమిషాల్లో డెలివరీ అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. నల్లగొండలో సాంకేతికత ఆధారిత సేవలకు మరింత ఆదరణ పెరగాలని, 'లిటిల్ కార్ట్' విజయవంతంగా ముందుకు సాగాలని మేయర్ ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, స్థానికంగా కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం అందించే సంస్థలు మరిన్ని రావాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ అమీర్, మాజీ కార్పొరేటర్ అస్సద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల సైదులు,లిటిల్ కార్ట్ నిర్వాహకులు, సీఈఓ మేకల సతీష్ రెడ్డి, మేనేజర్ పోరెడ్డి ప్రమోద్ రెడ్డి, మర్రి నాగార్జున రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సిబ్బంది స్వాతి, సౌజన్య, సృజనా, స్వేత, జాన్సీ, జానకమ్మ, దుర్గా, విజయ రాణి, స్థానిక ప్రముఖులు, యువత తదితరులు పాల్గొన్నారు.







## ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు హర్షణీయం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి, బీబీపేట్,ఆగస్టు;17**

హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్శం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ 366 జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు18వ తేదీన సాయంత్రం 4గంటలకు ఆవిష్కరించనున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో గౌడ కులస్తులకు సరైన గౌరవం దక్కిందనడానికి ఇదే నిదర్శనమన్నారు ప్రజా ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు మాట ఇచ్చి తెలంగాణ అమరవీరుల స్మారక జ్యోతి పక్కన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి గౌడ సోదరులు ఎల్లపుడు రుణపడి ఉంటారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్ కు, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ కు ,బీసీ, సంఘాల గౌడ సంఘాల ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ పెద్ద సంఖ్యలో జిల్లాలోని గౌడ సోదరులందరూ హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన కోరారు





RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట







# తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి!

భారత టెస్ట్ టీమ్ చారిత్రాత్మక మ్యాచ్‌కు సిద్ధమైంది. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శనివారం గాలే వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకతో అమీతుమీ తేల్చుకోనుంది. ఇది టెస్ట్‌ల్లో టీమిండియాకు 600వ మ్యాచ్ కావడం విశేషం. స్వాతంత్ర్యదినోత్సవం నాడే ఈ మ్యాచ్ ప్రారంభమవుతుండటం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ బెర్త్ దక్కాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేయాలి. దాంతోనే విజయమే లక్ష్యంగా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. శ్రీలంక కండిషన్స్‌కు అలవాటు పడేందుకు 10 రోజుల ముందే అక్కడికి వెళ్లి సన్నదమైంది. వామప్ మ్యాచ్ కూడా ఆడి గెలిచింది. అయితే తొలి టెస్ట్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే వర్షం కారణంగా గాలే వేదికగా టీమిండియా సన్నాహకాలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం కూడా టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు వర్షం అడ్డంకిగా మారింది.

# శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దు

శ్రీలంకలోని గాలే అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఆగస్టు 15 నుంచి భారత్, శ్రీలంక జట్ల మధ్య రెండు మ్యాచ్? ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టు టెస్ట్ సిరీస్ ఆడేందుకు శ్రీలంకలో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీమిండియాను హెచ్చరించారు. ఆతిథ్య శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దని.. ఈ సిరీస్ టీమిండియాకు అంత సులభంగా ఉండబోదని స్పష్టం చేశారు. భారత్, శ్రీలంక జట్లు చివరిసారిగా 2022లో బెంగళూరులో డే-నైట్ టెస్టులో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా 238 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అయితే ఆ తర్వాత ఈ రెండు జట్లు సుదీర్ఘ కాలం పాటు టెస్టుల్లో ఎదురు పడలేదు. ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పరంగా ఈ సిరీస్ అత్యంత కీలకమైనదని.. ప్రస్తుతం స్టాండింగ్స్ లో మెరుగైన స్థానంలో ఉన్న శ్రీలంక భారత్ కు గట్టి పోటీనిస్తుందని ధనంజయ డి సిల్వా ధీమా వ్యక్తం చేశారు. సాధారణంగా గాలే స్టేడియం పిచ్ స్పిన్నర్లకు విపరీతంగా సహకరిస్తుందనే పేరుంది. అయితే ఈ సారి పిచ్ పరిస్థితులు భిన్నంగా ఉంటాయని శ్రీలంక కెప్టెన్ తెలిపారు. గత కొన్ని రోజులుగా పడుతున్న వర్షాల కారణంగా గ్రౌండ్ సిబ్బంది పూర్తి స్థాయిలో పిచ్ ను సిద్ధం చేయలేకపోయినప్పటికీ.. ఈ వికెట్ బ్యాటర్లకు బాగా సహకరిస్తుందని ఆయన వెల్లడించారు. ఇరు జట్ల బ్యాటర్లకు మంచి పరుగులు సాధించే అవకాశం ఉంటుందని డి సిల్వా అభిప్రాయపడ్డారు. గాయపడిన కుశాల్ మెండిస్ స్థానంలో సీనియర్ వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లాను జట్టులోకి తీసుకోవడంపై డి సిల్వా వివరణ ఇచ్చారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## టాక్సిస్ కోసం కియారా చాలా కష్టపడింది

సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది.

## ఓ కుటుంబ కథా చిత్రమ్...విశ్వనాథ్ అండ్ సన్స్

కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా? సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో కూడిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్థం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె కూతురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు కూడా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434